# 18 సంవత్సరములు నిండిన యువతి యువకులు ఓటు నమోదు

వివరాలు 2లో..




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

మంగళవారం 23, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10





# గ్రామ అభివృద్ధిలో... సర్పంచ్ పాత్ర కీలకం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ప్రమాణస్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) గ్రామ అభివృద్ధికి సర్పంచ్ పాత్ర ఎంతో కీలకమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులలో కట్నూరి కోటేశ్వర్ గౌడ్ ఘన విజయం సాధించి సోమవారం పాలమాకుల నూతన సర్పంచిగా ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారం మహోత్సవానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివరాలు 4లో..

# తెలంగాణలో చరిత్ర సృష్టించిన తొలి ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్

- భారతదేశంలో రెండో అధికారిక రాష్ట్ర స్థాయి ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్‌గా టీపీబీఎల్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రం భారతీయ క్రీడా చరిత్రలో తన పేరును స్వర్ణాక్షరాలతో లిఖించుకుంది. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్ ప్రారంభంతో, ఇది తెలంగాణకు చెందిన తొలి ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్‌గా, అలాగే భారతదేశంలో రెండో అధికారిక రాష్ట్ర స్థాయి ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్‌గా గుర్తింపు పొందింది. టిపిబిఎల్ సీజన్ 1 ప్రస్తుతం హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని ప్రతిష్టాత్మక కె.వి.బి.ఆర్. ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 24 వరకు జరుగుతోంది. వివరాలు3లో..

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించండి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ముడిమ్యాల పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే యాదయ్య

వివరాలు6లో..






# ఎనిమిది బాల సాహిత్య కథల పుస్తకాల ఆవిష్కరణ

3లో..

# బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో 23వ వార్షికోత్సవ సందర్భంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

- పూజలో పాల్గొన్న ఎంపీ, ఈటెల, కార్పొరేటర్ ముద్దం



# 18 సంవత్సరములు నిండిన యువతి యువకులు ఓటు నమోదు

**-గుండె గణేష్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ పరిధిలో ఓంకార్ నగర్ లక్ష్మీ నగర్ కాలనీ సాయిబాబా మందిరం దగ్గర సోమవారం నూతన ఓటు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు నమోదు చేసుకోగలరని మనవి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర గౌడ్, మాణిక్యరావు,గుండె గణేష్ ముదిరాజ్,విజేందర్ సింగ్ నల్లూరి పట్టాభిరామ్,పారానంది నాగులు జాజి రావు,శీను,ప్రభాకర్,మహేష్,చోటురామ్, దుర్గ, మహిళా నాయకురాలు మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## "అక్షర గళం" ప్రజల గళంగా పాత్రికేయరంగంలో మంచి పేరు గడించాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి )** 125 – గాజుల రామారం డివిజన్ మహదేవపురం లో సీనియర్ జర్నలిస్ట్ గోలిపల్లి దయ హకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూత నంగా ఏర్పాటు చేసిన "అక్షర గళం" టీవీ దినపత్రిక ప్రధాన కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి .వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ...ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ "ప్రజల గళమే అక్షరగళం"గా ఈ సంస్థ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలతా సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీని వాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మాక్సూద్ అలీ, బోయిని మహేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ లోని గాగిల్లాపూర్ తండా నివాసులు నాగేష్ మరియు అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, శ్రీకాంత్ యాదవ్ మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

**-మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**

**నారాయణపూర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన**

**సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు**



**శామీర్ పేట్, డిసెంబర్ 21,(ప్రజాజ్యోతి)** ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన నిర్మాణంలో ఉన్న లబ్ధిదారులు మల్లెపల్లి హేమలత, కొక్కు రాదా, జిలకర సమంత, తాడిశెట్టి రాణి, ఉప్పరి లక్ష్మీల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. నిర్మాణం దశలో ఉన్న మూడు విడుతలలో బెస్మెంట్, గోడలు, స్లాబులు నిర్మించిన లబ్ధిదారులకు 3,40,000 మూడు లక్షల నలభై వేలు చొప్పున బిల్లు లు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

**ఆర్థిక సాయం చేసిన మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్**

నారాయణపూర్ గ్రామంలో ఇటీవల మహ్మద్ మొయిన్ ఉద్దీన్ భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ అవసరాలకు మూడుచింతల పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అనంతారం మాజీ ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, తూమ్ వేణుగోపాలరావు, గుర్రం బసవ రెడ్డి, పట్ట బాల నరసింహ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, తునికి వెంకటేష్,మహేష్, కొమురయ్య,ఎల్లయ్య, కుమార్, రత్నాల వెంకటేష్, బాలచారి, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**- వెంకటాపూర్ సర్పంచ్ అర్చన అజయ్ రెడ్డి**

**- స్వతంత్ర అభ్యర్థిగా తిరుగులేని విజయం**

**- అతి చిన్న వయసులో సర్పంచ్**



**మొయినాబాద్: డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**వెంకటాపూర్ గ్రామ అభివృద్ధే నా ఎజెండా ప్రజలకి నిరంతరం అందుబాటులో వుండి వారి సమస్యలని పరిష్కారం చేస్తానని మొయినాబాద్ మండలం వెంకటాపూర్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అర్చనా అజయ్ రెడ్డి ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొయినాబాద్ మండల విద్యాధికారి (ఎంఈఓ ) మల్లయ్య పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకటాపూర్ గ్రామంలో అతి చిన్న వయసులో సర్పంచ్ గా గెలవడం ఇదే మొదటిసారి. ఉప సర్పంచ్ ఎలుగుల ప్రభాకర్ , వార్డు సభ్యులు వడ్ల రమేష్ చారి, గడ్డం కల్పనా మహేందర్ , కలిశెట్టి నిర్మలా సురేశ్, మెట్టు స్వాతి మురళి, దుద్యాల నరసింహా, ఎరుపుల శ్రీశైలం, కత్తుల పెంట్రాజ్ మరియు గ్రామ కార్యదర్శి రామకృష్ణ రెడ్డి , ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ నాయకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు



**మేడ్చల్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** జిహెచ్ఎంసి కిష్టాపూర్ సర్కిల్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని జిహెచ్ఎంసి మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. కిష్టాపూర్ లో గత కొన్ని రోజులుగా నీటి సమస్య తీవ్రంగా ఉందని, నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ చంద్ర ప్రకాష్‌కు వివరించారు. అదేవిధంగా కిష్టాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు గుంతలుగా మారి వాహనదారులకు ఇబ్బందిగా మారిందన్నారు. వీధి కుక్కలతో పలు కాలనీ ఇలా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వీధి కుక్కల వలన చాలామంది భయపడుతున్నారని అమాయక ప్రజలను వీధి కుక్కలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. వీటి పై తక్షణమే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కిష్టాపూర్ సర్కిల్ పరిధిలో నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు తుడుం గణేష్ ఉమా నాగరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి, నాయకులు రఘు, అవతార్, పవన్ కుమార్, రాజ్ కుమార్, వరుణ్, విఠల్, కమల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పేరున ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య**

**- చట్టంలో లోపాలను అడ్డుకునేది సిపిఎం, వ్యకాసం**



**యాచారం, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బిజెపి మోడీ ప్రభుత్వం ఉపాధి హామీలో తెచ్చిన విబి జి రామ్ జి చట్టానికి వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్మన్నగూడ, కుర్మిద్దలో ఆ నాయకులు జిఓ కాపీలను దగ్ధం చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడుతూ.. 2005లో ఎర్రజెండా పోరాటంతో ఉపాధి హామీ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్.. నిరుపేదలందరినో ఆదుకుంటుందన్నారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదలకు అండగా ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కుట్ర పన్నుతుందని అన్నారు. ప్రస్తుతం ఏకంగా జాతిపిత మహాత్మా గాంధీ పేరున వున్నా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి 2025 197 బిల్లును తెచ్చారని ఈ బిల్లు వల్ల ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా తయారవుతుందన్నారు. చట్టంలో తీసుకొచ్చిన కొత్త మార్పుల వల్ల లక్షలాదిమంది పనులు కోల్పోతున్నారని అన్నారు. చట్టంలో జరుగుతున్న లోపాలను సిపిఎం పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం ఎప్పటికప్పుడు అడ్డుకుంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

# తెలంగాణలో చరిత్ర సృష్టించిన తొలి ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్

## - భారతదేశంలో రెండో అధికారిక రాష్ట్ర స్థాయి ప్రో బాస్కెట్‌బాల్ లీగ్‌గా టీపీబీల్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**: తెలంగాణ రాష్ట్రం భారతీయ క్రీడా చరిత్రలో తన పేరును స్వర్ణాక్షరాలతో లిఖించుకుంది. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ ప్రారంభంతో, ఇది తెలంగాణకు చెందిన తొలి ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్‌గా, అలాగే భారతదేశంలో రెండో అధికారిక రాష్ట్ర స్థాయి ప్రో బాస్కెట్‌బాల్ లీగ్‌గా గుర్తింపు పొందింది. టిపిబిఎల్ సీజన్%–%1 ప్రస్తుతం హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని ప్రతిష్టాత్మక కె.వి.బి.ఆర్. ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 24 వరకు జరుగుతోంది. ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు, తీవ్రమైన పోటీలు, ఛాంపియన్‌షిప్ ఆశయాలతో ఈ లీగ్ ప్రేక్షకులు, ఆటగాళ్లకు ఉత్కంఠభరిత అనుభవాన్ని అందిస్తోంది. హైదరాబాద్ నగరం ఈ రోజుల్లో ఎలైట్ బాస్కెట్‌బాల్ ఆటకు కేంద్రబిందువుగా మారింది. తెలంగాణలో సుమారు 10,000 మంది క్రియాశీల బాస్కెట్‌బాల్ ఆటగాళ్లు ఉన్నారని అంచనా. ఈ లీగ్ పూర్తిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆటగాళ్లకే ప్రత్యేకం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతిభను ఇది వెలుగులోకి తెస్తోంది. మొత్తం 72 మంది ఆటగాళ్లు, అలాగే కోచ్‌లు, టెక్నికల్ అధికారులు, వైద్య సిబ్బంది, ఈవెంట్ సిబ్బంది కలిపి దాదాపు 200 మంది సహాయక నిపుణులు ఈ లీగ్‌లో పాల్గొంటున్నారు. ఇది రాష్ట్రంలో బాస్కెట్‌బాల్‌కు ఉన్న విస్తృతి, లోతును ప్రతిబింబిస్తోంది. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్లు ఉండగా, వీరిని పోటీత్మక ప్లేయర్ ఆక్షన్ ద్వారా ఎంపిక చేశారు. హైదరాబాద్ హాక్స్ జట్టుకు చెందిన ఆకాశ్ అత్యధిక ధరకు కొనుగోలు చేయబడిన ఆటగాడిగా నిలిచారు. ఆయనను రూ. 2.5 లక్షల రికార్డు ధరకు దక్కించుకున్నారు. ఈ లీగ్‌లో పాల్గొంటున్న ఆటగాళ్ల వయస్సు 15 నుంచి 36 సంవత్సరాల మధ్య ఉండగా, వీరిలో విద్యార్థులు మరియు ఉద్యోగులు కూడా ఉన్నారు. ఇది లీగ్ యొక్క సమగ్రతను అభివృద్ధి లక్ష్యాన్ని చాటుతోంది. ఈ లీగ్‌ను సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించనున్నారు. లీగ్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ. 100 కోట్లకు



పైగా వ్యాపార లావాదేవీలు జరగనున్నట్లు అంచనా. విజేత జట్టుకు రూ. 20 లక్షల ప్రైజ్ మనీ, అలాగే ఎంవిపి అవార్డు కింద ఆర్15 మోటార్‌సైకిల్ అందజేయనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మ్యాచ్‌లు జరుగుతున్నాయి. లీగ్‌లో పాల్గొంటున్న వారిలో మెడ్చల్ మావెరిక్స్ జట్టుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి అత్యంత పొడవైన ఆటగాడిగా నిలిచారు. ఆయన ఎత్తు 7 అడుగులు. సృజన మాట్లాడుతూ, మహిళలు, పిల్లల కోసం కూడా ఇలాంటి లీగ్ త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... క్రికెట్ లాగా విస్తృత స్థాయి క్రీడ కాకపోయినా, తెలంగాణలో బాస్కెట్‌బాల్ అత్యంత వేగంగా ఎదుగుతున్న క్రమబద్ధమైన క్రీడలలో ఒకటి అన్నారు. ఎ. ప్రుధ్వీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో బాస్కెట్‌బాల్ స్థిరమైన, అర్థవంతమైన వృద్ధిని సాధిస్తోంది. 30కి పైగా అకాడమీలు, సిబిఎస్ఇ, ఐసిఎస్ఈ అంతర్జాతీయ పాఠశాలలలో బలమైన కార్యక్రమాలు ఉన్నాయి. మౌలిక వసతులు పరిమితంగానే ఉన్నప్పటికీ, అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోంది అన్నారు.

# ఐస్‌బర్గ్ ఔట్ లెట్ ప్రారంభించిన సినీ నటుడు ఆలీ



**హైదరాబాద్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** : 2013 నుంచి ఆర్గానిక్ ఐస్‌క్రీమ్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్స్ నగరంలో రూ. 1కే గ్రాము ఆర్గానిక్ ఐస్ క్రీమ్ అందించే కొత్త ఔట్ లెట్ ను సినీ నటుడు ఆలీ చేతులమీదుగా ప్రారంభించినట్లు ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్స్ ఫౌండర్ సుహాస్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతమంతా విస్తరించే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, ఇందులో భాగంగా విజయవాడలో కూడా బ్రాంచ్ ప్రారంభించనున్నట్టు తెలిపారు. అలాగే హైదరాబాద్‌లో త్వరలో మరిన్ని స్టోర్లను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సినీ నటుడు అలీ మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఐస్‌క్రీమ్ అంటే ఇష్టమని, తన తల్లికి సీతాఫల్ ఐస్‌క్రీమ్ చాలా ఇష్టమని తెలిపారు. ఐస్‌బర్గ్ మరింత అభివృద్ధి చెందాలని, మరిన్ని ఔట్‌లెట్లు ప్రారంభించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే చొరవతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

## ఎమ్మెల్యే, ఇంజనీరింగ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి)** 125 – గాజులరామారం డివిజన్లోని శివపురి కాలనీలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఇంజనీరింగ్ అధికారులను ఇటీవల ఆదేశించగా, నేడు శివపురి కాలనీలో పర్యటించిన అధికారులు సీసీ రోడ్డు కొలతలను తీసుకొని పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ సాయి మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ రంజాన్, డి. నవీన్ లతో పాటు కాలనీ అధ్యక్షులు బండారి శ్రీధర్ , అడ్వైజర్లు బూర్ల ముకేష్, బూర్ల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది బాల సాహిత్య కథల పుస్తకాల ఆవిష్కరణ




**హైదరాబాద్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** : ఎనిమిది బాలసాహిత్య కథల పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ, బాలచెలిమి మాసపత్రిక సంయుక్త నిర్వహణలో 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్–2025 కొంపెల్లి వెంకట్ గౌడ్ వేదికలో బాలచెలిమి సంపాదకులు మణికొండ వేద కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ పిల్లల నైపుణ్యాలను వెలికి తీసి వాటిని బాలచెలిమి పత్రికలో ప్రచురిస్తున్నాం అన్నారు. అలాగే బాల చెలిమి గ్రంథాలయాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 41 గ్రంథాలయాలను ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 100 గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో పెద్దలకు, పిల్లలకు, యువకులకు కథల పోటీలు నిర్వహించి వాటిలో ఎంపికైన ఉత్తమ కథలకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథి శాంతా సిన్హా మాట్లాడుతూ ఈ చిన్న పుస్తకాలు రావడం వెనక వేలాది మంది కృషి ఉందన్నారు. సోషల్ మీడియాకు పోటీగా బాల సాహిత్యాన్ని పెడుతున్నామన్నారు. కానీ సెలఫోన్ ద్వారా ఊహపోతుందని పుస్తక పఠనం మరింత ఉహాశక్తిని పెంచుతాయన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న అసోసియేట్ ప్రొ. డా. రఘు పుస్తకాలను విశ్లేషిస్తూ బాగున్న కథలను, ఎనిమిది పుస్తకాలు మూడు తరాలకు సారథ్యం వహిస్తాయన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్ల కిందటి కంటే ఈనాడు బాల సాహిత్యం విరివిగా నాణ్యంగా వస్తోందన్నారు. కథ వస్తువులో మార్పు రావలసిన అవసరం ఉందన్నారు. బుక్ ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి ఎన్. బాలాచారి వేదికను పంచుకున్నారు. చివరగా అతిథులకు ఆత్మీయులకు శాలువాలతో సత్కారం, బాలచెలిమి పుస్తకాల కిట్లను ప్రధానం చేశారు. బాలచెలిమి కన్వీనర్ గరిపెల్లి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్. రాములు, చొక్కాపు వెంకటరమణ, ఆర్. వెంకటరెడ్డి రామ్ రాజ్, అమరవాది నీరజ, పైడిమర్రి గిరిజ, వి.ఆర్. శర్మ, బాల సాహితీవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంతారం గ్రామ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## - సర్పంచ్ గా జుట్టు రామస్వామి, ఉప సర్పంచ్ గా కావలి వెంకటేష్ బాబు



**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అంతారం గ్రామ పాలకవర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. గ్రామ సర్పంచిగా జుట్టు రామస్వామి, ఉప సర్పంచిగా కావలి వెంకటేష్ బాబు వార్డు సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యాంగం పట్ల నిబద్ధతతో ఉంటామని గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. నూతన పాలకవర్గాన్ని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు సమతా రెడ్డి టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిథిగా రిటైర్డ్ టీచర్ ఆర్ అంజన్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, కాంగ్రెస్ నాయకులు తరుణ్, మహేందర్, లియాకత్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# చేగూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..!

## - చేగూర్ సర్పంచ్ మంకల శ్రీశైలం



**నందిగామ, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** చేగూర్ గ్రామాన్ని రంగారెడ్డి జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని చేగూర్ గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచ్ మంకాల శ్రీశైలం అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేగూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 22. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో వెజిటబుల్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్, మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, వెజిటబుల్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శరత్, సంతోష్, కృష్ణా రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## తిరుమలగిరి మండల తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 22. (ప్రజా జ్యోతి):** తిరుమలగిరి మండల తహసిల్దార్ బిక్షపతిని సోమవారం ఆయన కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను మరింత వేగవంతంగా మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ బిక్షపతి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పీఎం జేజేబివై ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

### పీఎం జేజేబివై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ మాన్య నాయక్




**యాచారం, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ మాన్య నాయక్ చెప్పారు. సోమవారం పీఎం జేజేబివై పథకం ద్వారా మంజూరైన చెక్కును రాజేశ్వరికి అందజేశారు. గాండ్లగూడకు చెందిన పెండ్యాల బ్రహ్మయ్య పీఎం జేజేబివై ద్వారా పథకంలో చేరి ఏడాదికి రూ. 436 పాలసీ చెల్లిస్తూ ఈ క్రమంలో బ్రహ్మయ్య గత నెల 29న మృతి చెందారు. బ్రహ్మయ్య మృతితో నామినీగా ఉన్న రాజేశ్వరి పీఎం జేజేబివై పథకం ద్వారా రావలసిన ఇన్సూరెన్స్ సొమ్ము కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆమెకు రూ. రెండు లక్షల చెక్కు మంజూరు అయ్యింది. చెక్కును మేనేజర్ రాజేశ్వరి కి అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఓ ఈశ్వరరావు, క్యాష్ ఆఫీసర్ బాలకృష్ణ, ఏపీఎం రవీందర్ సిసి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు సర్పంచ్ గా మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచి విజయ దుందుభి మ్రోగించిన మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ సోమవారం అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో శ్రీవాణి సమక్షంలో మెట్టు సర్పంచ్ తో పాటుగా ఉప సర్పంచ్ అంతటి సుష్మ,పలువురు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టుగా ఉన్నదని,నూతనంగా ఎన్నికైన పాలక మండలి సభ్యులు గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అబ్దుల్లాపూర్ మెట్టును అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లాలన్నారు,గ్రామపంచాయతీలో కోతుల బెడద ఎక్కువగా ఉన్నదని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని అత్యధిక జనాభా కలిగిన గ్రామపంచాయతీ అబ్దుల్లాపూర్మెట్ అన్నారు. పంచాయతీ ఎన్నికలు ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ముగియడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర మహేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు,గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కీలకం

### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### - పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ప్రమాణస్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






**రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధికి సర్పంచ్ పాత్ర ఎంతో కీలకమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులలో కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ఘన విజయం సాధించి సోమవారం పాలమాకుల నూతన సర్పంచిగా ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారం మహోత్సవానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు ముఖ్యకాక అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేయాలన్నారు పాలమాకుల గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తాగునీటి సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. నిధుల మంజూరులో పాలమకుల గ్రామానికి ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కొరకు పేద ప్రజల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నారన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల ఉపసర్పంచ్ కుమార్, వార్డు సభ్యులు, నాయకులు కస్తూరి నరేందర్ సానెం శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పిటిసి నీరటీ తన్విరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, సతీష్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, ఫక్రుద్దీన్, యాటకరి సిద్దేశ్వర్, గుడాల కృష్ణ గౌడ్, అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా- మదన్ పల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు

### - మదన్ పల్లి సర్పంచ్ గా మౌనిక ఆంజనేయులు ప్రమాణ స్వీకారం





**రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** మదనపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని మదన్ పల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు అన్నారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి గ్రామంలో సర్పంచ్ గా కృష్ణమోని మౌనిక ఆంజనేయులు గెలుపొంది సోమవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అన్ని అభివృద్ధి చేయడానికి తను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పెద్దలు మహిళలు యువకులు అంతా మద్దతుతో తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మొదట సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించే కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తానన్నారు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఉపసర్పంచ్ నానవత్ పాపిత, వార్డు సభ్యులు నవీన్ కుమార్, కేతావత్ దేవి, మేఘనవత్ నవ్య, గోపాల్,కట్ట కృష్ణ, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా చేపట్టిన డివిజన్ ల విభజనపై అధికారులతో పునఃసమీక్ష చేయాలి

## - మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కోరిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో జిహెచ్ఎంసి అస్తవ్యస్తంగా చేపట్టిన డివిజన్ల విభజనపై అధికారులతో పున సమీక్ష చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గం జన సేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. సోమవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డివిజన్ల తాజా పునర్విభజన ప్రక్రియలో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అస్తవ్యస్తంగా విభజించడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా, భౌగోళిక సౌలభ్యాలను విస్మరించి డివిజన్లను విభజించడం వల్ల పరిపాలనా సమస్యలు, అభివృద్ధి పనుల్లో జాప్యం, ప్రజల మధ్య ఐక్యతకు భంగం కలిగే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులతో కలిసి డివిజన్ల పునర్విభజనపై సమగ్రంగా పునఃపరిశీలన జరిపించాలని ఎంపీ ఈటెల రాజేందర్ ని కోరారు. అదేవిధంగా కేపిహెచ్‌బీ కాలనీని మూడు ముక్కలుగా విభజించడం వల్ల కాలనీ అస్తిత్వానికే ముప్పు ఏర్పడుతోందని, దీనికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులకు ప్రజాప్రతినిధులు అండగా నిలవాలని కోరారు. ప్రజల ఐక్యత దెబ్బతీయకుండా, ఒకే డివిజన్‌గా కేపిహెచ్‌బీ కాలనీని కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రజాస్వామ్యబద్ధంగా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో 23వ వార్షికోత్సవ సందర్భంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

## - పూజలో పాల్గొన్న ఎంపీ, ఈటెల, కార్పొరేటర్ ముద్దం



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 22. (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని రాము, లింగం, రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్ హాజరై అయ్యప్ప స్వామివారి పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అద్దాల శ్రీనివాస్ గురుస్వామి, గోపాల్ ముదిరాజ్, ఐలేష్ స్వామి, లింగం స్వామి, అయ్యప్ప గురుస్వాములు, కన్య స్వాములు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అంచలంచలుగా నెరవేరుస్తా

## మదనపల్లి కొత్తతాండ సర్పంచ్ పాత్లావత్ బుజ్జి గోపాల్ నాయక్

## మదన్ పల్లి కొత్త తండా సర్పంచిగా సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్ ప్రమాణ స్వీకారం




**రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అంచలంచలుగా నెరవేరుస్తా అని మదనపల్లి కొత్త తాండ సర్పంచ్ పాత్లావత్ బుజ్జి గోపాల్ నాయక్ అన్నారు. పంచాయతీ ఎన్నికలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండా గ్రామ సర్పంచ్ గా పాత్లావత్ బుజ్జి గోపాల్ నాయక్ గెలుపొంది సోమవారం మదనపల్లి కొత్త తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా పాతల్లావత్ బుజ్జి గోపాల్ నాయక్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఉప సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ఎన్నికల్లో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలు గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ పెళ్లికి 50,116 రూపాయలు ఇస్తానని, గ్రామంలో సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ నిర్మించి ఇంటింటికి మంచి నీటిని అందిస్తానన్నారు. పెన్షన్ లేని ప్రతి ఒక్క వృద్ధులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ వచ్చేలా చేస్తానన్నారు. మహిళా సంఘానికి రెండు వందల గజాల స్థలం ఇచ్చి ప్రభుత్వ నిధులతో భవన నిర్మాణం చేయిస్తానన్నారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు అరవై గజాల స్థలం ఇచ్చి, ఇందిరమ్మ పథకంలో ఇంటి నిర్మాణం చేస్తూ, గ్రామపంచాయతీ భవనానికి కూడా స్థలం కేటాయించి ప్రభుత్వం నిధులతో నిర్మిస్తానన్నారు. గ్రామంలో ఇండ్ల పైన ఉన్న విద్యుత్ తీగలను తొలగించి, వీధి దీపాలు ఏర్పాటు చేసి, గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు అందరూ డ్రైనేజీని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలోని ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ కొర్ర దేవ నాయక్, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ కాలనీలో మంజీరా వాటర్ సమస్యను శాశ్వత పరిష్కారం చేయాలి

## పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ కాలనీలో మంచినీటి సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని పాపి రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో గల పాపిరెడ్డి నగర్ రోడ్ నెంబర్ 5 లో గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్య ఉండడంతో సోమవారం బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణిలో జలబడుల శాఖ కార్యాలయంలో జరుగుతున్న పీపుల్స్ గ్రీవెన్స్ రిడ్రెసల్ ఫోరంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు పరిశీలించిన అధికారులు త్వరతగతిన సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కనక రెడ్డి, భాస్కర్ గుప్తా, వి. రమేష్ చెల్లం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం రోజే వీధి దీపాలు వెలిగించిన కవాడి పల్లి సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కవాడిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచి విజయదుందుభి మోగించిన కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యాల యం ఆవరణలో సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటుగా ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. కాగా ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే ప్రమాణ స్వీకారం రోజు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనే సంకల్పంతో నేరుగా ఇంటికి వెళ్ళిపోకుండా కవాడి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 9వ వార్డులో ఆలయానికి సమీపంలో వీధి దీపాలు వెలగక అంధకారం అలుముకు ంది. దీంతో చీకట్లో ఇంటి నుండి బయటకు వెళ్లాలంటే ఏ వైపు నుండి ఏ విష జంతువు వస్తుందేమోనని భయంతో ప్రజలు ఉండడంతో సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి అక్కడకు చేరుకొని కొత్త వీధిదీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో అంధకారంలో ఉన్న కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేసి వెలుగులు నింపిన నూతన సర్పంచ్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కవాడిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాకారం సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**మొయినాబాద్ డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని, బిజెపి నుండి పథకాలు బాకారం ప్రజలందరికీ అందే విధంగా పూర్తి సహకారం ఉంటుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన బాకారం సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్, సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మొయినాబాద్ తహసిల్దార్ కే గౌతమ్ కుమార్, పాల్గొని సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం, రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, అంజన్ కుమార్, బాకారం ఉప సర్పంచ్ సుభాష్ రెడ్డి, 1 వ వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ డప్పు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు,

## వాణి కాన్వెంట్, లిటిల్ లిల్లీ హై స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 22. (ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి పరిధిలోని వాణి కాన్వెంట్ హై స్కూల్, లిటిల్ లిల్లీ హై స్కూల్‌ల వార్షికోత్సవ కార్యక్రమాన్ని హరిహర కళాబవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, వివిధ ఆటపాటలతో ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ అతిథులైన జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్టు నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఘనంగా సత్కరించిన సిపిఐ నాయకులు

### 13వ వార్డు మెంబర్ కేతరాజు మంజుల నరసింహ కు అభినందనలు



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మందుగుల విజయ శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ అంతటి సుష్మ దంపతులను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు విచ్చేసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. నూతన గ్రామపంచాయతీ పాలకమండల సభ్యులు గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం 13వ వార్డు నుండి సిపిఐ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలచి గెలుపొందిన కేతరాజు మంజుల నరసింహను వారు అభినందించారు.

## బండ రావిరాల గ్రామ సర్పంచ్ గా కందికంటి విజయ్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో నిలిచి విజయ దుందుభి మోగించిన కందికంటి విజయ్ కుమార్ ఆదివారం బండ రావిరాల గ్రామపంచాయతీ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో గ్రామ సర్పంచిగా బాధ్యతను కట్టబెట్టారని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాయకుడిగా కాకుండా సేవకుడిగా గ్రామ పెద్దల సహకారంతో బండ రావిరాల గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసి సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించండి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ముడిమ్యాల పాలక వర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే యాదయ్య**





**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** గ్రామాలలో కొలువుదీరిన పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని నూతన సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోనె జంగారెడ్డి వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సర్పంచ్ అనేది పదవి కాదని ప్రజలకు సేవ చేసే అవకాశం అన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయాలని నూతన పాలకవర్గానికి సూచించారు. సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. గ్రామానికి పాలకునిగా కాకుండా సేవకునిగా పనిచేయాలన్నారు. గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకోవాలన్నారు. ముడిమ్యాల సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామ సర్పంచిగా గెలిపించిన ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సర్పంచిగా తన విజయాన్ని సహకరించిన ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలకు, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు.

# నిషేధిత 'చైనీస్ మాంజా'పై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం..!

**- బాలానగర్ డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్ షురూ**

**- అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు - ఏసీపీ నరేష్ రెడ్డి**



**బాలానగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** నిషేధిత చైనీస్ మాంజా అక్రమ అమ్మకాలు, పంపిణీని అరికట్టేందుకు సైబరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ పర్యవేక్షణలో బాలానగర్ డివిజన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ స్పెషల్ ఆపరేషన్ వివరాలను బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. "బాలానగర్ డివిజన్ పరిధిలో చైనీస్ మాంజా అమ్మకం, వినియోగం, నిల్వ లేదా రవాణాలో పాల్గొన్న వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ చైనీస్ మాంజాను విక్రయించినా, గాలిపటాలు ఎగరేసేందుకు ఉపయోగించినా... సదరు వ్యక్తులకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ప్రతి సంక్రాంతికి ఈ ప్రమాదకరమైన మాంజా కారణంగా ఎంతో మంది మనుషులు చనిపోతున్నారు లేదా తీవ్రంగా గాయపడుతున్నారు. ముఖ్యంగా పక్షులకు, పర్యావరణానికి ఇది తీవ్ర నష్టం కలిగిస్తుంది అన్నారు. పతంగి దుకాణాల యజమానులు పోలీసుల హెచ్చరికలను నిర్లక్ష్యం చేస్తే, వారు కూడా జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పిల్లలకు చైనీస్ మాంజా వాళ్ళ కలిగే నష్టాలను తల్లిదండ్రులు విధిగా వివరించి వారికి అవగాహన కల్పించాలన్నారు. "ప్రజలు దీన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించాలని, చైనీస్ మాంజా విక్రయాలు లేదా నిల్వ గురించి ఏ సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారం లేకుండా ఈ ప్రమాదాన్ని పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని," ఏసీపీ నరేష్ రెడ్డి ప్రజలను కోరారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

**-మదనపల్లి పాత తాండ సర్పంచ్ నీలం మోహన్ నాయక్**

**- మదనపల్లి పాత తండా సర్పంచ్ గా నీలం మోహన్ నాయక్ ప్రమాణస్వీకారం**

**- ఉప సర్పంచ్ గా లాల్ సింగ్**




**రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** మదనపల్లి పాత తాండ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని మదనపల్లి పాత తండా సర్పంచ్ నీలం మోహన్ నాయక్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి పాత తాండ సర్పంచ్ గా గెలుపొందిన నీలం మోహన్ నాయక్ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషలాఫీసర్ పంచాయతీ కార్యదర్శి నూతన సర్పంచ్గా గెలుపొందిన నీలం మోహన్ నాయక్ ను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉప సర్పంచ్ గా లాల్ సింగ్, వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం కటపెట్టిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. శంషాబాద్ మండలం వైస్ ఎంపీపీ గా పని చేసిన సమయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ జడ్పిటిసి నీరటీ తన్వీరాజ్ సహకారంతో మదనపల్లి పాత తండాలో కోట్లాది రూపాయలు తీసుకువచ్చి సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా ఎంతో అభివృద్ధి చేశానన్నారు. జాతీయ రహదారి నుండి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు గ్రామంలో సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 90% పూర్తయ్యాయని, గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అంచలంచెలుగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. గ్రామాన్ని పూర్తిగా మండలంలోని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేస్తాం

**నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**

**నర్కుడ సర్పంచ్ గా గడ్డం శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ గా నీరటీ మహేష్ ప్రమాణస్వీకారం**





**రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేస్తామని నర్కుడ గ్రామ నూతన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ సర్పంచిగా గెలుపొందిన గడ్డం శేఖర్ యాదవ్ సోమవారం నర్కుడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నీరటి మహేష్,వార్డు సభ్యులను పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసిన ఆ నమ్మకాన్ని తాను నిలబెట్టుకుంటానన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు పార్టీలకతీతంగా అందరితో కలిసి పని చేస్తానని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అంచలంచలుగా పూర్తి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను తీసుకువచ్చి గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి నీరటీ తన్వీరాజ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అందర్నీ కలుపుకొని అభివృద్ధిలో ముందుకు సాగండి...

**మాజీ జెడ్పీటీసి పట్నం అవినాష్‌రెడ్డి..**



**షాబాద్ డిసెంబర్ 22(ప్రజాజ్యోతి )** గ్రామస్తులు వార్డు సభ్యులు ఉపసర్పంచ్లు అందర్నీ కలుపుకొని గ్రామాభివృద్ధిలో ముందుకు సాగాలని మాజీ జెడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి కొత్తగా ఎంపికై పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులకు సూచించారు. మండలంలో బారాస మద్దతుతో గెలుపొందిన 22 గ్రామపంచాయతీలోని సర్పంచుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్లందరికీ కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. అందరు కలిస్తేనే అభివృద్ధి అని లేదంటే ఇబ్బందికరంగా పాలన ఉంటుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తన శక్తి సామర్థ్యాలను కూడా పెట్టి నిధులు మంజూరు చేయించి అభివృద్ధిలో ధనవంతు పాత్ర చూపిస్తానని హామీ ఇచ్చారు. గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలే ఇంతమంది గెలుపుకు కారణమని ఇక ముమ్ముందు పూర్తిస్థాయిలో గెలుపుకు కారణమయ్యే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయని ఆయన అన్నారు ఆయనతోపాటు పార్టీ నాయకులు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# అక్రిడిటేషన్ జీవో జారీ చేసిన ప్రభుత్వం

**మహేశ్వరం, కలెక్టరేట్, డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి)**
రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (జిఓ నంబర్ 252) జారీ చేసింది.

**కొత్త నిబంధనల**

**అక్రెడిటేషన్ కమిటీల కాలపరిమితి**

రాష్ట్ర స్థాయి (ఎస్ఎంఏసి) ,జిల్లా స్థాయి (డిఎం ఏసీ) అక్రెడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయని

**అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు**

అక్రెడిటేషన్ కార్డు ఇది ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగపడుతుంది.

మీడియా కార్డు డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే ఈ కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మాత్రమే పనికివస్తాయి

**డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు**

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ (యూనిక్యూ విసిటర్స్) ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారు.

**ఎలిజిబిలిటీ క్రైటీరియా**

న్యూస్ పేపర్లు కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు.

పి ఆర్ జి ఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ ఛానళ్లు 50 శాతం వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలని

జర్నలిస్టుల అర్హత: స్టేట్ లెవల్ అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలని

నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి

**ఫ్రీలాన్స్ వెటరన్ జర్నలిస్టులు**

15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కమిటీల నిర్మాణం**

రాష్ట్ర కమిటీ (ఎస్ఎంఏసి) మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు. జిల్లా కమిటీ (డి ఎం ఏ సి) జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. నిబంధనల ఉల్లంఘన జరిగితే అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ. 250 చెల్లించాల్సి ఉంటుంది.

# శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 31వ రోజు అల్పాహార సేవ



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 22. (ప్రజాజ్యోతి):** శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాడు బందు హనుమాన్ దేవాలయంలో 41 రోజుల పాటు నిర్వహిస్తున్న అల్పాహార సేవలో భాగంగా సోమవారం 31వ రోజున అయ్యప్ప భక్తులకు అల్పాహారం అందించారు. ఈ సేవా కార్యక్రమంలో శ్రీగణేష్ పాల్గొని భక్తులకు స్వయంగా అల్పాహారం పంపిణీ చేశారు. అలాగే వార్డు%-%5 శేషాచల కాలనీ, బ్రూక్‌బాండ్ కాలనీ, వార్డు%-%7 వనిత ఎన్క్లేవ్ కాలనీల కమిటీ సభ్యులు, నాయకులు హాజరయ్యారు. గణేష్ టెంపుల్ ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్, బల్వంత్ రెడ్డి, రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొని సేవలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల ద్వారా భక్తులకు సహాయం చేయడం పుణ్యకార్యమని, ఇలాంటి సేవలు నిరంతరం కొనసాగాలని నిర్వాహకులు తెలిపారు.



# మహేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా

**- మహేశ్వరం గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన మునగపాటి నవీన్**

**- కొలువుదీరిన మహేశ్వరం గ్రామపంచాయతీ పాలకవర్గం**



**మహేశ్వరం, డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహేశ్వరంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మునగపాటి నవీన్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు అందులో భాగంగా మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం గ్రామపంచాయతీలో మహేశ్వరం ఎంపీడీవో శైలజా రెడ్డి మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మునగపాటి నవీన్ తో పాటు పాలకవర్గంతో కలిసి భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ మహేశ్వరం గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీలకు భిన్నంగా ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని నవీన్ అన్నారు. పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తారని అన్ని గ్రామ పంచాయతీల కన్న మహేశ్వరం పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాలఅభివృద్ధికికృషిచేస్తా

- చేవెళ్లమాజీఎంపీపీమల్గారివిజయలక్ష్మిరమణారెడ్డి
- సొంత నిధులతో పాఠశాలకు ఫ్రీ కాస్ట్, మెయిన్ గేటు ఏర్పాటు



**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ సొంత నిధులతో ఏర్పాటుచేసిన పాఠశాల మెయిన్ గేట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. బాగా చదివి గ్రామానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అలాగే పాఠశాలకు 3 లక్షలతో గతంలో ఫ్రీ కాస్ట్ వేయించామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించిన మాజీ ఎంపీపీని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి అల్లవాడ సర్పంచ్ జుట్టు లావణ్య యాదయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి వార్డు సభ్యులు విజయ ప్రసన్న మాణిక్ ప్రభు రాధిక శ్రీనివాస్ పద్మమ్మ రామకృష్ణారెడ్డి గ్రామస్తులు యాలాల కరుణాకర్ రెడ్డి కృష్ణ భీమ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజేందర్ రెడ్డి దర్శన్ సత్యానందం శేఖర్ రెడ్డి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్‌పల్లి ఎల్‌బీ నగర్ నూతన కమిటీ సభ్యులకు కార్పొరేటర్ అభినందనలు



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 22. (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి ఎల్‌బీ నగర్ వాసులు నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు 119 డివిజన్‌లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కమిటీ సభ్యులను పరిచయం చేశారు.
కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని అభినందిస్తూ, అధ్యక్షులు లూయిస్ ని శాలువాతో సన్మానించి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కాలనీలోని సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా స్ట్రీట్‌లైట్స్, రాత్రి వేళల్లో గంజాయి బాబుల ఆగడాలు, పోలీస్ పెట్రోలింగ్, శానిటేషన్ వంటి అంశాలను వివరించారు. దీనిపై కార్పొరేటర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నిరంజన్, సెక్రటరీ సింహం, సతీష్, వేణు, శంకర్, వినయ్, రామేశ్వర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

### - జిల్లా పశు వైద్యాధికారి సదానందం



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలోని 2 లక్షల గొర్రెలు, 3 లక్షల మేకలు కలిపి మొత్తం 5 లక్షల గొర్రె%-%మేకలకు రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 22 నుంచి 31 వరకు 10 రోజులపాటు నిర్వహించనున్నట్లు జిల్లా పశు వైద్యాధికారి డా. సదానందం తెలిపారు.
ఈ కార్యక్రమం కోసం పశు వైద్య శాఖ సిబ్బందిని 50 బృందాలుగా ఏర్పాటు చేసి, జిల్లాలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి గొర్రెలు, మేకలకు ఉచితంగా మందులు తాగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గొర్రెలు, మేకల పెంపకదారులు తమ సమీప పశు వైద్య శాఖ సిబ్బందిని సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రేగడి ఘనపూర్ గ్రామానికి సేవకురాలిగా పనిచేస్తా

- గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- రేగడి ఘనపూర్ గ్రామ సర్పంచ్ తిప్పని మాధవి రామ్ రెడ్డి
- ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు





**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):**
రేగడి ఘనపూర్ గ్రామానికి పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని రేగడి ఘనపూర్ సర్పంచ్ తిప్పాని మాధవి రామ్ రెడ్డి అన్నారు. సోమవారం రేగడి ఘనపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామానికి తన తుది శ్వాస వరకు సేవ చేస్తానని తెలిపారు. ఏడవసారి ఇతని కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచిగా ఆదరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అన్నారు. గ్రామాభివృద్ధి ద్యేయంగా గ్రామానికి పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయించుకొని గ్రామాభివృద్ధికి పాటుపడతానన్నారు. ఇప్పటికే గ్రామంలో 40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడంలో కృషి చేశానని సీసీ రోడ్లు మంజూరు కాగా వడ్డెర బస్తికి 10 లక్షలు ఎస్సీ కాలనీకి పది లక్షలు జనరల్ కు పది లక్షల చొప్పున పనులు చేస్తామన్నారు. చన్వెల్లి రేగడి ఘనాపూర్ గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణంకు ఒక కోటి 30 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. గ్రామంలో మంచినీటి సౌకర్యం కొరకు గ్రామస్తులకు ప్లాంట్ ఏర్పాటు చేస్తానని , గ్రామంలో అంబేద్కర్ భవనాన్ని నిర్మించి ప్రజలకు శుభకార్యాలకు చిన్నచిన్న కార్యక్రమాలకు ఉపయోగపడేలా చేస్తానన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో పేద విద్యార్థుల చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు గుడుపల్లి సుమ శ్రీకాంత్ రెడ్డి, మాల్గారి అంజిరెడ్డి అలివేలు డాక్టర్ సాయి తేజ రెడ్డి చందనా రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా మేడిపల్లి ప్రియ ప్రమాణ స్వీకారం



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని మజీద్ పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో ఓపిడిఆర్ మిత్రపక్ష పార్టీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బలపరచి గ్రామస్తుల ఆశీర్వాదంతో సర్పంచ్ గా విజయ దుందుభి మోగించిన మేడిపల్లి ప్రియా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అబ్దుల్లాపూర్ మెట్ ఎంపీడీవో శ్రీవాణి సమక్షంలో ఆమె ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటుగా ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మేడిపల్లి ప్రియ మాట్లాడుతూ తమ గ్రామానికి నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా ఉండేందుకు ఎన్నికల బరిలో నిలవడం జరిగిందన్నారు. గ్రామస్తుల ఆశీర్వాదంతో తాను సర్పంచిగా గెలుపొందడం జరిగిందని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తనకిచ్చిన పదవిని కేవలం బాధ్యతగా నిర్వర్తిస్తానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన విజయం కోసం తన వెన్నంటి ఉండి అహర్నిశలు శ్రమించిన మజీద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్, ఓపిడిఆర్ నాయకులు పోచంపల్లి సుధాకర్ కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అవినీతి లేని సమాజాన్ని నిర్మించడమే తన ముందున్న లక్ష్యం అని మేడిపల్లి ప్రియ పునరుద్ఘాటించారు.

# అభివృద్ధిలో దూసుకెళ్ళండి

- కొత్త సర్పంచులకు "కేకే కృష్ణ" పిలుపు
- కొందుర్గు మండలంలో సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన "కేకే"
- ఉమ్మడి కొందుర్గ్ మండలంలో కేకే కృష్ణ పర్యటన
- నూతన సర్పంచులకు జ్ఞాపికలు అందజేసిన కేకే



**షాబాద్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి)** షాద్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పనుల్లో ముందుండి నడిపే శంకరుడు ఒకరైతే.. అభివృద్ధి కార్యోన్ముఖులకు అండగా నిలబడేది కృష్ణయ్య.. ఒకరు అభివృద్ధి చేపడితే మరొకరు అండగా నిలబడి ప్రోత్సహించే తత్వం.. వెరసి కొందుర్గు ఉమ్మడి మండలంలో నూతన సర్పంచులకు ఎంతో ప్రోత్సాహం అందిస్తూ వారి సంతోషంలో భాగస్వామిగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. గ్రామపంచాయతీల నూతన పాలకవర్గాలు కొలువుదీరిన వేళ కృష్ణ అందరు సర్పంచులను ఎంతో అభిమానం గా కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి జ్ఞాపికలు అందజేశారు. గురుతరమైన బాధ్యతతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన రథసారథులు మీరేనని గుర్తు చేస్తూ వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండదండలు పుష్కలంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. సామాజిక కోణంలో తన వంతు కృషిగా ఏ గ్రామంలో ఎప్పుడైనా సరే తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారికి అభయం ఇచ్చారు. సర్పంచులకు శుభాకాంక్షలు..కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ తదితర మిత్ర బృందం సోమవారం కొందుర్గు ఉమ్మడి మండలంలో పర్యటించారు. చౌదరి గూడ, కొందుర్గు మండలాల్లోని తంగేళ్లపల్లి సర్పంచ్ చందన గోవర్ధన్, జాకారం సర్పంచ్ జాకారం శేఖర్, ఆగిరాల సర్పంచ్ శేఖర్ రెడ్డి, వెక్కిరాల సర్పంచ్ మోతుకూరి యాదమ్మ, గంగన్నగూడెం సర్పంచ్ విక్రం రెడ్డి, తుపల్లి సర్పంచ్ రామచంద్ర, పీర్జాపురం సర్పంచ్ నరసింహ, గణపురం సర్పంచ్ పావని శివ, రావిరాల సర్పంచ్ తదితరులను ప్రత్యేకంగా కలుసుకొని ప్రమాణ స్వీకారం సందర్భంగా వారికి శుభాభినందనలు తెలియజేస్తూ వారికి జ్ఞాపికలు అందజేశారు. నిన్న కొత్త సర్పంచ్ల కోసం ఉమ్మడి మండలంలో 30కి పైగా విలువైన ప్రత్యేక కుర్చీలను అందజేసిన కృష్ణ సర్పంచుల పట్ల గ్రామ పరిపాలన పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకోగా నేడు సర్పంచులను కలిసి వారిని ప్రోత్సహిస్తూ జ్ఞాపికలు అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, కేకే కృష్ణ మిత్ర బృందం అక్రమ్, వీర్లపల్లి సాజిద్, గుట్ట రాజు తదితరులు ఉన్నారు..

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

- చేవెళ్ల పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి
- గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలి
- డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి









**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** గ్రామాలలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని చేవెళ్ల పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండలంలో అంతారం, గుండాల, హస్తే పూర్, సింగప్ప గూడ, చన్వెల్లి, కుమ్మెర, ఈర్లపల్లి గ్రామాల నూతన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారిని శాలువలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నడిమోల్ల మహేందర్, మైనార్టీ నాయకుడు లియాకాత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంగారం గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా

- గంగారం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మునావత్ దేవేందర్ నాయక్
- గంగారం గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతా
- కొలువు దీరిన గంగారాం గ్రామపంచాయతీ పాలకవర్గం





**మహేశ్వరం,డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి)**గంగారం గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా అని గంగారం గ్రామ సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ గా మునావత్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ గా మహేందర్ వార్డు సభ్యులను స్పెషల్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా గంగారం గ్రామపంచాయతీని తీర్చిదిద్దుతానని దేవేందర్ నాయక్ అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ బిల్డింగ్ దేవాలయాలను నిర్మాణం చేస్తారని అన్నారు. సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి నెల గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు ఏంటో తెలుసుకోవాలని అన్నారు. ఓట్ల కోసం మనం ప్రజల వద్దకు వెళ్లి అడిగామో అదే విధంగా వారి అభివృద్ధి కోసం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేయాలని సర్పంచ్ సభ్యులకు తెలిపారు. గ్రామమంలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది కనుక మహేశ్వరం ఇంచార్జి కె ఎల్ ఆర్ తో మాట్లాడి అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచి దేవేందర్ నాయక్ అన్నారు. అనంతరం గంగారం గ్రామంలో ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు రాజకీయ పార్టీ నాయకులు నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో జాఫర్ గూడా అభివృద్ధి చేస్తా

### ప్రమాణ స్వీకారంలో సర్పంచ్ ఎర్ర వెంకటేష్ యాదవ్




**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో జాఫర్ గూడా గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని జాఫర్ గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్ర వెంకటేశ్ యాదవ్ అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని జాఫర్ గూడా గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ నుండి నిలిచి విజయ దుందుభి మోగించిన ఎర్ర వెంకటేశ్ యాదవ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జాఫర్ గూడ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతన పాలకవర్గం ప్రమాణ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. సర్పంచిగా ఎర్ర వెంకటేష్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులతో తాను సర్పంచిగా గెలుపొందడం జరిగిందని, సర్పంచ్ అనేది పదవిగా కాకుండా తనకు అప్పజెప్పిన బాధ్య తగా భావించి సేవకుడిగా ఉంటానన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలన్నింటినీ ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో నెరవేరుస్తానన్నారు. జాఫర్ గూడా గ్రామపంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్ గూడ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో మొదలైన బోనాల సందడి

### సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు అంత ఘనంగా యెన్కెపల్లి మైసమ్మ అమ్మవారి బోనాలు జరుగుతాయి





**మొయినాబాద్: డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాలు, యెన్కెపల్లి లో మొదలైన బోనాల సందడి, బోనాల పండుగకి గ్రామ పెద్దలు ఘనంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకునేందుకు జనవరి 15 గురువారం పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు గ్రామ పెద్దలు కలిసి నిర్వహిస్తున్నారు, జనవరి 16 శుక్రవారం మైసమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి, జనవరి 17 శుక్రవారం పలారం బండ్లు, తొట్టిల ఊరేగింపులు జరుపుకోవాలని గ్రామ పెద్దలు ఆ రోజులను కేటాయించారు, మైసమ్మ అమ్మవారి ఆలయం ఆవరణంలో పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ళు, బోనాల ఊరేగింపులతో 50 వెయ్యిల మంది భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల అంత ఘనంగా యెన్కెపల్లి మైసమ్మ అమ్మవారి బోనాలు జరుగుతాయి, అని గ్రామానికి వచ్చిన బంధుమిత్రులు కొనియాడుతారు,

# పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, పెద్దలకు దుప్పట్ల పంపిణి చేసిన గుమ్మడి రాజలింగు ఫౌండేషన్



**కూకట్ పల్లి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ లో సమాజంలో అవసరమైన వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం. అదే స్ఫూర్తితో గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్‌ను, అలాగే పెద్దవారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు ఆనందంగా బ్యాగ్స్ స్వీకరించగా, చలికాలంలో ఇబ్బందులు పడుతున్న పెద్దవారికి దుప్పట్లు అందజేయడం ద్వారా వారికి కొంత ఊరట కలిగినట్టయ్యింది. పిల్లల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులే మా సేవా కార్యక్రమానికి నిజమైన బహుమతిగా భావిస్తున్నాము. ఈ సందర్భంగా గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ స్థాపకులు గుమ్మడి రాజలింగు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం అని, విద్య, ఆరోగ్యం, మానవ సేవ అనే మార్గంలో ముందుకు సాగుతూ, అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించాలన్నదే మా సంకల్పం అని అన్నారు. చిన్న సహాయమైనా, అది ఎవరో ఒకరి జీవితంలో పెద్ద మార్పుకు దారి తీస్తుందని మేము నమ్ముతున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలవడానికి గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# యువ సర్పంచ్లతోనే గ్రామాలు సర్వతో అభివృద్ధి సాధ్యం





**యాలాల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

గ్రామాలలో కొలువుదీరిన నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం...

మండలం పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ ,దౌలాపూర్ తిమ్మాయిపల్లి ,బండమీదిపల్లి అక్కంపల్లి చెన్నారం జుంటుపల్లి . అగనూర్. యాలాల్ ,దేవానూర్ తదితర గ్రామాలలో సర్పంచ్లుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గంకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... పలు గ్రామాల సర్పంచులు గ్రామ పంచాయతీ పగ్గాలు సర్పంచ్ చేతుల్లోకి, కథన రంగంలో కథానాయకులు సర్పంచ్ అనేది పదవి కాదు,అది ఓ భాద్యత నాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉండాలి.గ్రామంలో ఎంతో మంది ఉన్న సర్పంచ్ గా అవకాశం ఒక్కరికి మాత్రమే వస్తుంది,వచ్చిన అవకాశం మీరు గ్రామ ప్రజల కోసం పని చేయాలి.దేశానికి పల్లెటూర్లు పట్టుకొమ్మలు అంటారు, దీన్నిబట్టే చూస్తే గ్రామపాలన ఎంత ముఖ్యమైనదో మనం అర్థం చేసుకోవాలి,ఇలాంటి గ్రామాల్లో సుపరిపాలన అందించే భాద్యత గ్రామ ప్రథమ పౌరుడిగా మీపై ఉంది .ప్రజల ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలి.నేటి నుండి గ్రామ ప్రజలందరూ మీ కుటుంబ సభ్యులే.గ్రామంలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన,కష్టం వచ్చిన అందరికి మొదటగా గుర్తుకు వచ్చేది గ్రామ సర్పంచ్ గా మీరే.గ్రామ సర్పంచ్ గా మీ వీధులు,భాద్యతలు ప్రతి సర్పంచ్ తప్పకుండ తేలుసుకోవాలి.గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలల్లో పాలకవర్గం లేక పాలనకుంటూ పడట్టం వాస్తవం. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు అదృష్టవంతులు.గత రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు నిధుల విడుదల చేయబోతుంది.సర్పంచ్ అభ్యర్థిగా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ దశల వారిగా అమలు చేసేట్లు ప్రణాళికలు సిద్దం చేసుకోండి.గ్రామా అభివృద్ధికై ఓ సర్పంచ్ గా యువజన సంఘాలు,ఉద్యోగస్థులు,మేధవి వర్గంతో పాటు పలువురి సూచనలు తీసుకోవాలి.సర్పంచ్ గా మీ పనితనం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి పునాది కావాలి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పచ్లు అధికార్లు గ్రామస్తులు శుభాకాంక్షలు.

# ప్రమాన స్వీకారం చేసి సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన లాలపేట బంధయ్య









**షాబాద్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి)** షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో ప్రమాన స్వీకారం చేసి సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన లాలపేట బంధయ్య, డిప్యూటీ సర్పంచ్ బ్యాగరి శెంకర్ మరియు వార్డు మెంబర్లు, ప్రమాన స్వీకారం చేపించిన గ్రామ సీక్రెటరీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు తదితరులు

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు

## - సబ్దర్ నగర్ ఈ బ్లాక్ లో స్థానిక సమస్యలపై పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ సబ్దర్ నగర్ ఈ బ్లాక్ లో స్థానిక సమస్యలపై సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు మంచినీరు, డ్రైనేజీ సిసి రోడ్లు కొరకు తెలుపగా తక్షణమే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీ, మంచినీటి సరఫరా కొరకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎపుడు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే సంప్రదించాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో అల్లాపూర్ డివిజన్లో దాదాపు 85% పనులు పూర్తి చేసుకున్నామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు విడుదల కాక పనుల్లో జాప్యం జరుగుతుందని, అయినా కూడా ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు విషయంలో వెనక్కు తగ్గేది లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు : టీయూడబ్ల్యూజే నాయకులు

## - చందానగర్ లో ఘనంగా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** దశాబ్దాలుగా శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కల సకారం దిశగా అడుగులు పడుతున్నాయని టియుడబ్ల్యూజే నాయకులు తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సగరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అండదండలతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో చందానగర్ లో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం 1 ఎకరా స్థలాన్ని కేటాయించిందని అన్నారు. సదరు స్థలంలో జర్నలిస్టులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు టియుడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ ల ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా ఈ స్థలం పక్కనే ఉన్న మరో ఎకరా స్థలం మంజూరు కోసం ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే ఈ విషయాన్ని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన ఘనత తమదని.. ఎక్కడా లేని విధంగా అక్రిడేషన్ కార్డులను పెంచి వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను అందజేశామని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కాలపరిమితి ముగిసి 20 నెలలు గడుస్తున్నా రెన్యువల్ చేయడం లేదని వాపోయారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు గ్రామంలో నూతన సర్పంచ్ అభ్యర్థిగా లావణ్య మోహన్ కు ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు



**మోమిన్ పేట్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండల్ దుర్గం చెరువుగ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభారత జరిగింది ఎన్నికల్లో గ్రామస్తుల మద్దతు విజయం సాధించిన లావణ్య మోహన్ కు అధికారులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఉప సర్పంచ్ గ బాధితులు స్వీకరించిన సరియ బేగం లాల్ వార్డ్ మెంబర్లు అందరు ప్రమాణస్వీకారం చేశారు బాధితులు స్వీకరించారు ఈ సందర్భంగా లావణ్య మోహన్ మాట్లాడుతూ దుర్గం చెరువు గ్రామాన్ని అన్ని రంగంలో అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది తాగునీటి సమస్యలు శాశ్వత పరిష్కారం చేస్తానని పరిశుద్ధ కార్మికులు నిర్వహణను మరింత మెరుగుపరచడం సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం వీధి దీపాలు ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తొలి కాదన్నతో ఇస్తామని హామీ ఇచ్చారు మహిళలకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తానని సహాయం సహకార సంఘాలను బలపెత్తం చేసి వారికీ ఆర్థిక సవాలాభాలను కల్పిస్తామని తెలిపారు యువతకు ఉపాధి అవకాశాలు నైపుణ్య అభివృద్ధికి శిక్షణాలు అందించే గ్రామంలోని ఉదొగ్య అవకాశాలు పెంచేందుకుఖుషి చేస్తాని తెలిపారు ఆరోగ్య రంగళలకు సంబంధించిన సమయశాల పరిష్కరానికి అధికారులతో సామాన్యనయం చేసుకొని పని జెస్తానని వివరించారు అరులిన ప్రతి కుటుంబనికి ప్రభుత్వం సాక్షం పాతూకలు అందేలా పరదర్శనంగా పాలనా సాగిస్తానని పెద్దలు బలహీన వర్గాల సమస్య లపై ప్రతేక దృష్టి పెడతానని లావణ్య మోహన్ స్పష్టం తెలిపారు గ్రామంలో ఐకత శాంతి భద్రతలు కొనసాగినందుకు అని వర్గాల్లా ప్రజలను కలుసుకొని ముందుకు సాగుతనని తెలిపారు ప్రమాణ శ్రీకారం కార్య క్రమంలో గ్రామ గ్రామపంచాయతీ అధికారులో వార్డ్ సభ్యులు సైనిక నాయకులు గ్రామ పెద్దలు మహిళలు యువత పెద్ద సంఖ్యలో లావణ్య మోహన్ లావణ్య మోహన్ బాధితులు చేపట్టడంతో దుర్గం చెరువు గ్రామ మాజీ సర్పంచ్ కు షాలోతో పూలదలతో సన్మానించడం జరిగింది మీరు మాకు అండగా ఉంటే ఎన్నో అభివృద్ధి పనులకు రుణపడి ఉంటానని గ్రామస్తు లేదంటే ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది

**9.వ వార్డ్ మెంబర్ ని సన్మానించిన సర్పంచ్,ఉప సర్పంచ్**

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 22 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఫోటో పోటీగా నడిచిన ఎలక్షన్ లో భారీ మెజార్టీతో గెలుపొందిన 9.వ వార్డ్ మెంబర్ జోగు వెంకటమ్మ కు ప్రమాణ స్వీకారం శుభ సందర్భంగా గ్రామ ప్రజలు నూతన సర్పంచ్ జంబుల రజిత,నర్సింలు ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాసులు 9.వ వార్డ్ జోగు వెంకటమ్మ ని శాలువాతో సన్మానించడం జరిగింది.



# సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన కస్తురిపల్లి పరశురాం



**తాండూరు డిసెంబర్ 22 ప్రజాజ్యోతి:–** తాండూర్ మండలం సిరిగిరిపేట గ్రామ సర్పంచ్ గా కస్తురిపల్లి పరుశురాం బాధ్యతలు చేపట్టారు. సోమవారం రోజు స్థానిక గ్రామ పంచాయతీ వద్ద గ్రామ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, ప్రత్యేక అధికారి సమక్షంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణా స్వీకారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పరశురాం మాట్లాడుతూ తన పైన గ్రామ ప్రజలు పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టడంతో పాటు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. అనంతరం పలువు గ్రామ పెద్దలు,యువకులు, ప్రజలు, బంధువులు, గ్రామ సర్పంచ్ పరశురాం, ఉప సర్పంచ్ టి పప్పి, వార్డు సభ్యులను శాల్వా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అభిమానులు, బంధువులు యువకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాలాల మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## - ఘనంగా విజయోత్సవ ర్యాలీ

**యాలాల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి** యాలాల కేంద్రంలో సర్పంచ్ సిహెచ్ శివయ్య ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా గ్రామం అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు వచ్చే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో ఇదే విధంగా కలిసికట్టుగా పని చేసి రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల వరకు ఇదే విధంగా ఉండాలని గ్రామ సర్పంచ్ శివయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి,మాజీ కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా,గ్రామస్తులు తదితరులు



## లాల్ సింగ్ తండా నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన రాథోడ్ శ్రీనివాస్ నాయక్



**కుల్కచర్ల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అలాగే పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన ప్రజలకు విద్యార్థులకు యువజన సంఘం నాయకులకు మహిళా సంఘాలకు అందరికీ పేరుపేరునా రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మోహన్ చక్రవర్తి పంచాయతీ కార్యదర్శి అలాగే ఉపసర్పంచ్ లావుద్య బుజ్జి, వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసి రామ్లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




**పరిగి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ఆధునిక గణిత శాస్త్రానికి పునాదులు వేసిన అసాధారణ మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ లోగణిత దినోత్సవం ను ఘనంగా జరుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో ఏ గ్రూప్ బి గ్రూప్ సి గ్రూప్ డి గ్రూప్ విద్యార్థులను విభజించి పోటీలు నిర్వహించడం జరిగింది. తర్వాత కూరగాయల మార్కెట్ ఏర్పాటుచేసి విద్యార్థులతో అమ్మకము అలాగే కొనుగోలు తూకము, డబ్బులపై అవగాహన కల్పించడం జరిగినది. రైతు యొక్క విలువను కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగినది. అనంతరం వివిధ రకాల ఫార్ములాలను ఆవిష్కరించడం, విద్యార్థులు చార్ట్ లను మోడల్స్ ప్రదర్శించడం జరిగినది . ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆచార్యులు, ప్రధాన ఆచార్యులు గణిత ఆచార్యులు పాల్గొన్నారు.

## ఉమెన్ పోలీస్ స్టేషన్ అభివృద్ధికి ప్రాధాన్యత

### - బోర్‌వెల్ పనులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** జిల్లాలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ అభివృద్ధిలో భాగంగా ఉమెన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన బోర్‌వెల్ పనులను జిల్లా ఎస్పీ లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మంజూరు చేసిన నిధులతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ పెండింగ్ కేసులు, రికార్డులు పరిశీలించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల పట్ల సున్నితంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ వాతావరణం బాధితులకు భరోసా కలిగించేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. సరోజా, ఎస్ఐలు అనిత, స్రవంతి, శ్వేత, రాణి తదితరులు పాల్గొన్నారు.



# కాకా వెంకటస్వామికి ఎస్పీ నివాళులు

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** మాజీ కేంద్ర మంత్రి, దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి కార్మికులు, పేదల గొంతుకగా నిలిచిన గొప్ప నాయకుడని కొనియాడారు. సాధారణ కార్మికుడి స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. పేదలకు గూడు, విద్య అందించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు కె. డేవిడ్ విజయ్‌కుమార్, అంజాద్ పాషా, పి. సురేష్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.



## సర్పంచులకు డాక్టర్ మెతుకు ఆనంద్ అభినందనలు



**వికారాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్పల్లి మండలం రావులపల్లి గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, బంట్వారం మండలం బంట్వారం గ్రామ సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం, మొమిన్ పేట్ మండలం మొరంగపల్లి గ్రామ సర్పంచ్ అరుణ బిచ్చయ్య, కోట్ పల్లి మండలం కరీంపూర్ గ్రామ సర్పంచ్ శభాన బీ సాధత్‌ల ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులను అభినందించి, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## కేసారం, ఇజ్రాచిట్టెంపల్లిలో ప్రజాసేవకు నూతన ఆరంభం

### ఘనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్‌లు గుజ్జరి కిష్టయ్య, వందన విజయ్



**మోమిన్ పేట్: డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** గ్రామ స్వరాజ్యానికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా కేసారం గ్రామ సర్పంచ్‌గా గుజ్జరి కిష్టయ్య, ఇజ్రాచిట్టెంపల్లి గ్రామ సర్పంచ్‌గా వందన విజయ్‌లు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై గ్రామ అభివృద్ధి బాధ్యతలు స్వీకరించిన నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మాట్లాడుతూ, కేసారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా, పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ఇజ్రాచిట్టెంపల్లి గ్రామ సర్పంచ్ వందన విజయ్ మాట్లాడుతూ, యువత భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గ్రామంలో స్వచ్ఛత, సంక్షేమ పథకాల అమలు, మహిళలు%-%యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే సర్పంచ్‌గా నిలుస్తానని చెప్పారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవే లక్ష్యంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రమాణ స్వీకారంతో కేసారం, ఇజ్రాచిట్టెంపల్లి గ్రామాల్లో అభివృద్ధికి నూతన అధ్యాయం ప్రారంభమైందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

## మోత్కూర్‌లో గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం



దోమ **డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కొత్తపేట ఆనంద్ కుమార్ మరియు 10 మంది వార్డు సభ్యులు సోమవారం ప్రత్యేక అధికారి మల్లేశ్వర్,పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి గ్రామ పెద్దలు,గ్రామ ప్రజల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి పలువురు గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు,ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మోత్కూరు గ్రామ మాజీ సర్పంచ్ లు కర్ర్యకాలం కృష్ణయ్య,కొత్తపేట విమలమ్మ,ఎర్ర పద్మమ్మ,గెరిగెంటి కేశవులు లను నూతన సర్పంచ్ సన్మానించారు. మరియు గ్రామ పెద్దలు కొమ్మరెడ్డి రాజేశ్వరమ్మ,బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,మురళీధర్ రెడ్డి మరియు పలువురు గ్రామ పెద్దలను,నాయకులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు,నాయకులు గ్రామ అభివృద్ధికి పలు సూచనలు చేశారు. అనంతరం సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ..తనను గెలిపించిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నూతన పాలకవర్గం గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులుగా బాధ్యతలు



**తాండూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం వీరారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ గా పురుషోత్తం రెడ్డి, ఉప సర్పంచ్ గా కవిత, పలువురు వార్డు సభ్యులు, అల్లాపూర్ సర్పంచ్ గా వడ్డె చెన్నప్ప, ఉప సర్పంచ్ గా కుర్వ శ్రీనివాస్, వార్డు సభ్యులు అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే మండలంలోని చింతామణి పట్నం సర్పంచ్ గా కుర్వ మౌనిక, పర్వతాపూర్ సర్పంచ్ గా వెంకటమ్మ , చెంగోల్ సర్పంచ్ గా మాల నర్సమ్మ, జిన్ గూర్తి శరణయ్య, సంకిరెడ్డి పల్లి సర్పంచ్ గా శరణ్ నాయక్, గుండ్ల మడుగు తాండ లలితా బాయి,కొత్లాపూర్ సర్పంచ్ గా పట్లోళ్ళ చంద్రకళ, కోటబాస్పల్లి సర్పంచ్ గా ఎస్ స్వరూప రెడ్డి,ఐనెల్లి సర్పంచ్ గా గోపాల్, ఉదండాపూర్ సర్పంచ్ గా శివరాజ్, ఓగిపూర్ సర్పంచ్ గా నారాయణ, మిట్టభాస్పల్లి సర్పంచ్ గా సునందమ్మ, గుంతబాస్పల్లి ఈ డిగి సరితా, నారాయణపూర్ సర్పంచ్ గా అమృతమ్మ , వీరశేటిపల్లి సర్పంచ్ గా తూర్పు లక్ష్మి, బిజ్వార్ సర్పంచ్ గా అనుసూయ, ఖంజాపూర్ రాం రెడ్డి, అంతారం లక్ష్మి, బెల్కటూరు నాగలక్ష్మి,అంతారం తాండ సర్పంచ్ గా రాం చందర్, చిట్టిఘనపూర్ సర్పంచ్ గా పటేల్ విజయ్, చెంద్రవంచ సర్పంచ్ గా సుదర్శన్ రెడ్డి, ఎల్మకన్నా సర్పంచ్ గా బి నరేష్, గౌతాపూర్ సర్పంచ్ గా జెన్నె సుజన, సిరిగిరిపేట సర్పంచిగా కస్తూరిపల్లి పరుశురాం, కరన్ కోట్ సర్పంచ్ గా రాజ్ కుమార్, చెన్గేషుపూర్ సర్పంచ్ గా వై ప్రవీణ్ గౌడ్, గోనూర్ సర్పంచ్ గా హేమలత, మల్కాపూర్ సర్పంచ్ గా ఎస్ పండరి, సంగెం కలాన్ సర్పంచ్ గా మీనాక్షి, రాంపూర్ మీది తండా, సర్పంచ్ గా వెంకట్ రెడ్డి, ల ను ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.

అను నేను శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం మరియు విధేయత కలిగి ఉండి, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహించెదనని భగవంతుని పేర / సత్య నిష్టతో ప్రమాణం చేయుచున్నాను. అని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వారు ప్రమాణం చేశారు. తదుపరి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచు, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులను ఆయా గ్రామాలకు చెందిన స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు అభిమానులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన పైన నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న అందరి నమ్మకాన్ని నిలబెడతానని గ్రామ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభిమానులు అధికారులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం





**బషీరాబాద్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో మండలంలో వివిధ గ్రామాలలో నూతనంగా గామపంచాయతీ ఎన్నికలు గెలుపొందిన నేడు పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు మండల కేంద్రంలో సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్, ఉప సర్పంచ్ రజాక్ పాలకవర్గ సభ్యులు, ఇస్మాయిల్పూర్ సర్పంచ్ నామ్య నాయక్, ఉపసర్పంచ్ బలరాం నాయక్ వార్డ్ సభ్యులు, జలాల్పూర్ సర్పంచ్ జైవిర్ లాల్ నాయక్, ఉప సర్పంచ్ సతీష్ కుమార్, పాలకవర్గం సభ్యులు, నీళ్లపల్లి వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్, బాబు నాయక్ తండ సర్పంచ్ అనిత హర్ష, ఉప సర్పంచ్ సీతారాం వార్డ్ మెంబర్స్, భోజ నాయక్ తండ సర్పంచ్ శాంతి గోపాల్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్, మైల్వార్ సర్పంచ్ సీమ సుల్తాన్, ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు, మల్కన్ గిరి సర్పంచ్ నాగేష్, ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల నూతన సర్పంచులు ఆ గ్రామ స్పెషల్ ఆఫీసర్స్ విలేజ్ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. నూతనంగా ఎంపికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు అధికారులు గ్రామ పెద్దలు యువజన సంఘ నాయకులు వివిధ పార్టీ సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, ముకుంద్, సూర్య నాయక్ శ్రీను,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నాగసముందర్ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన కొల్లి వెంకటేశం.

- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.
- ప్రమాణ స్వీకారం సందర్భంగా అంబారాన్ని అంటిన సంబరాలు.



**ధారూర్ డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)**మండల పరిధిలోని నాగసముందర్ గ్రామ సర్పంచ్ గా కొల్లి వెంకటేశం బాధ్యతలు చేపట్టారు.సోమవారం రోజు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ రత్న ప్రసాద్.గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్.సమక్షంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణా స్వీకారం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలొ సర్పంచ్ కొల్లి వెంకటేశం మాట్లాడుతూ...తన పైన గ్రామ ప్రజలు పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టడంతో పాటు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. అనంతరం పలువురు గ్రామ పెద్దలు,యువకులు,ప్రజలు, బంధువులు,గ్రామ సర్పంచ్ కొల్లి వెంకటేశం.ఉప సర్పంచ్ మాదరి సంగీత.వార్డు సభ్యులను శాల్వాలు పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అభిమానులు,బంధువులు యువకులు,మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- చెన్గేష్పూర్ సర్పంచ్ ను అభినందించిన ఎమ్మెల్యే





**తాండూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చన్గేష్ పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ గౌడ్ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామంలొ ఏర్పాటు చేసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే తాండూరు నియోజకవర్గం లోని పలువురు అయ్యప్ప స్వాములు(భక్తులు) మహా పడిపూజలో పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ తో ఆ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేయడం అదే ఉత్సాహంతో స్వామివారి సన్నిధిలో ఈ మహత్తర కార్యక్రమం తలపెట్టడం శుభ తరుణమన్నారు. స్వామివారి కృప కటాక్షంతో ఈ మహా పడిపూజ చేయడం స్వయంగా శ్రీ అయ్యప్ప స్వామి దిగివచ్చినట్లు కనిపిస్తుందని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ హై స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం





**కొడంగల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :** నవీన ఆదర్శ హై స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజ్ మాట్లాడుతూ., ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న మన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా, ఆయన గణిత రంగానికి చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా భారతదేశంలో ఈ దినోత్సవాన్ని 2012 నుండి అధికారికంగా జరుపుకోవడం ప్రారంభించారు అని తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ సంఖ్యా సిద్ధాంతం, గణిత విశ్లేషణ, మరియు ఇతర రంగాలలో గణనీయమైన కృషి చేశారని, ఇది గణిత శాస్త్రంలో విప్లవాత్మక మార్పులకు దారితీసిందాని. ఆయన జీవితం, విజయాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. అనంతరం పాఠశాలలో గణిత మేళా నిర్వహించారు విద్యార్థులు ప్రాజెక్టు వర్క్ తయారుచేసి గణిత మేళాలో పాల్గొని తమ తమ ప్రాజెక్టు వర్క్ ను ప్రదర్శించారు . ఈ కార్యక్రమంలో నవీన ఆదర్శ హై స్కూల్ ఫౌండర్ వెంకటయ్య ముదిరాజ్ , రాములు టీచర్ , హకీమ్ సాబ్ , మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం:





**కొడంగల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం కుదురు మల్లగ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ గా రంపురపు లాలప్ప, ఉప సర్పంచ్ జాన్సీ లక్ష్మి, వార్డ్ సభ్యులకు పంచాయతీ అధికారి రాధప్రమాణం స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ గా రాంపురపు లాలప్ప బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంపురపు లాలప్ప మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గ్రామంలోని సమస్యను కుటుంబ సమస్యగా భావించి.. ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు.అనంతరం గ్రామస్తులు, గ్రామ పెద్దలు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘుపతి, జనార్ధన్,మోహన్ రెడ్డి,మడిగే శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నర్సి రెడ్డి,యాదిరెడ్డి,మాస్టర్ మనోహర్,వెంకటేష్ చారి,అనంతయ్యమణిక్యప్ప,సాయిలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు

## ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబానికి చేయూత నందించిన అమ్మనాన్న ఫౌండేషన్:



**కొడంగల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్:** కోడంగల్ మండలము అంగడి రాయచూరు గ్రామానికి చెందిన నీలి రాములు కడు పేదరికంతో జీవనం కొనసాగిస్తున్న క్రమంలో అనారోగ్యం బారిన పడి మరణించడంతో అంగడి రైచూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు అమ్మానాన్న ఫౌండేషన్ వారికి సమాచారం చేరవేయడంతో వారందరి సహకారంతో నీలి రాములు కుటుంబానికి క్వింటాల్ బియ్యం మరియు కిరాణా సామాన్ల తో పాటు రెండు వేల రూపాయలను నీలి రాములు కుటుంబ సభ్యులకు అమ్మ నాన్న ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ సభ్యులు చంద్రు, శ్రీనివాస్, నరహరి, శ్యాం ప్రభాకర్ గౌడ్, వెంకట్, అంజి, అశోక్, చిన్న నర్సింలు తదితరులతో కలిసి నీలి రాములు కుటుంబానికి అందించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అనాధలు ఎవరైనా సరే చిన్నారులు వృద్ధులు వికలాంగులు మహిళలు తమ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని వారికి చేయూత అందిస్తామని తెలిపారు . కార్యక్రమంలో అంగడి రాయచూరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**-జినుగూర్తి సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన శరణయ్యస్వామి**

**-ప్రమాణ స్వీకారస్వ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీశైల్ రెడ్డి**



**తాండూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం జినుగూర్తి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా మడపతి శరణయ్య స్వామి,( శరణ్) గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రోజు జరిగిన ప్రమాణ స్వీకర మహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి శ్రీశైల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ శరణయ్య స్వామి, ఉప సర్పంచ్ వలిగిరి పద్మమ్మ, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు చెప్పారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న సర్పంచు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను పంచాయతీ కార్యదర్శి రాములు, ప్రత్యేక అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. మడపతి శరణయ్య స్వామి అనే నేను అంటూ అధికారులు చేయించిన ప్రమాణస్వీకారం ఉత్తేజపరితంగా సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్ రెడ్డి , మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి లు మాట్లాడుతూ గ్రామానికి తొలిసారిగా ఒక యువ నాయకుడు, విద్యావంతుడు నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టడానికి బిఆర్ఎస్ పార్టీ కృషి ఎంతగానో ఉందని చెప్పారు. పార్టీ చెప్పిన విధంగానే యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామనే ఆశయాన్ని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నెరవేర్చాలని చెప్పారు. ఇక గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, నర్సిరెడ్డి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**తాండూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:–** గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేసేందుకు ఇకనుంచి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని ఖంజాపూర్ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన హాజీపూర్ రాం రెడ్డి, ఉప సర్పంచ్ హేమలత గుర్తు చేశారు.



సోమవారం రోజు అధికారికంగా ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి సమక్షంలో నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న సర్పంచ్ రాం రెడ్డి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇచ్చిన మీ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ చెప్పారు. మీరు నా పైన పెట్టిన బాధ్యతను నెరవేర్చడం కోసం నా వంతు కృషి చేస్తానని చెప్పారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం మీ అందరి సహాయ సహకారాలు తీసుకుంటానని చెప్పారు. ఇక గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ రాంరెడ్డి తోటి స్నేహితులతో ఉలసంగ గడిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి

**-సమన్వయంతో పని చేస్తేనే గ్రామాల అభివృద్ధి**
**-సర్పంచులకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
**-నిధులు ఇచ్చే బాధ్యత నాది అభివృద్ధి మీ వంతు**
**-బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు సూచించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





**తాండూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :–** స్థానిక సంస్థల ఎన్నికలు ముగియడంతో సోమవారం రోజు పండుగను తలపించేలా ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరిగాయి. సోమవారం రోజు తాండూర్ మండలం కరణ్ కోట్, గౌతాపూర్ గ్రామాలలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరన్ కోట్ గ్రామ సర్పంచ్ గా మైల్వార్ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గా తుపాకుల బస్సప్ప, గౌతపూర్ సర్పంచ్ గా సుజన, ఉప సర్పంచ్ గా ఆర్ ఇంద్రజా, చెన్గేష్ పూర్ సర్పంచ్ గా వై ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్ గా గూడెపు శ్రీనివాస్, ఆయా గ్రామాలకు చెందిన వార్డు సభ్యులచె ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని అధికారుల సమక్షంలో నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి గ్రామ పంచాయతీ పగ్గాలు సర్పంచ్ ల చేతుల్లోకి వచ్చాయని ఇక నుంచి గ్రామాలను అభివృద్ధి చేసి బాధ్యత మీదేనని చెప్పారు. సర్పంచ్ అనేది పదవి కాదు, భాధ్యతగా గుర్తెరిగి ముందుకు నడవాలి అన్నారు. ఒక నాయకుడిగా కాకుండా గ్రామానికి సేవకుడిగా ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామంలో ఎంతో మంది ఉన్న కూడ సర్పంచ్ గా మీకు ఇచ్చిన ఈ అవకాశం ఒక్కరికి మాత్రమే వస్తుందన్నారు. వచ్చిన ఈ అవకాశంతో గ్రామ ప్రజలతో మమేకమై పని చేయాలన్నారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలన్నారు. దీన్నిబట్టి చూస్తే గ్రామపాలన ఎంత ముఖ్యమైనదో మనం అర్థం చేసుకోవాలన్నారు. అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గ్రామాల్లో సుపరిపాలన అందించే భాద్యత గ్రామ ప్రథమ పౌరుడిగా మీపై ఉందన్నారు. ప్రజల ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. నేటి నుండి గ్రామ ప్రజలందరూ మీ కుటుంబ సభ్యులేనని రాజకీయాలకు అతీతంగా ఒక బాధ్యతగల పౌరుడిగా పని చేయాలని సూచించారు. గ్రామంలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన, కష్టం వచ్చిన అందరికి మొదటగా గుర్తుకు వచ్చేది గ్రామ సర్పంచ్ గా మీరే నని గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్ గా విధులు, భాద్యతలు ఎంత ముఖ్యమో నేటి నుండే మీకు అర్థమవుతుందని చెప్పారు. గత ప్రభుత్వంలో సర్పంచ్లు చేసిన పనులకు బిల్లులు రాలేదని ఎంతో ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలల్లో పాలకవర్గం లేక పోవడం కారణంగా పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఇల్లును చక్కబెట్టుకున్న మాదిరిగానే గ్రామాన్ని అభివృద్ధితోపాటు ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు అదృష్టవంతులని చెప్పారు. గత రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు విడుదల చేయబోతుందన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూడ దశల వారిగా అమలు చేసేట్లు ప్రణాళికలు సిద్దం చేసుకోండని దిశ నిర్దేశం చేశారు. గ్రామా అభివృద్ధికై మీరు సర్పంచ్ గా యువజన సంఘాలు, ఉద్యోగస్థులు, మేధవి వర్గంతో పాటు పలువురి సూచనలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి మీ పని తనమే పునాది కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, నర్సిరెడ్డి , ఉత్తమ్ చంద్, తహసీల్దార్ తార సింగ్, తాండూరు ఎంపీడీవో విశ్వ ప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ డీఈ నాగభూషణం, సీనియర్ నాయకులు శరణు బసప్ప, పురుషోత్తం రెడ్డి, రాజు రెడ్డి, సాయి రెడ్డి, తుపాకుల అనిల్, జర్నప్ప, మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

**బషీరాబాద్ మండలంను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం**
**ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**








**బషీరాబాద్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనంతరం ఖాసీంపూర్ గ్రామ సర్పంచ్ హరిత రాఘవేందర్ ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బషీరాబాద్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. మండలానికి అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి పథకంలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంలో నూతన సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజు మాట్లాడుతూ బషీరాబాద్ మండల కేంద్రంలో నీటిసమస్య విద్యుత్ సమస్య డ్రైనేజ్ సమస్య రాకుండా చూస్తానని పేర్కొన్నారు. బషీరాబాద్ గ్రామపంచాయతీకి ప్రత్యేక పేరు ఉందని ఇక్కడ గెలుపొందిన సర్పంచులు మంత్రులు ఎమ్మెల్యేలు అయినారని పేర్కొన్నారు. నా వంతు సహసహకారాలు ఉంటాయని బషీరాబాద్ గ్రామపంచాయతీని అభివృద్ధి పథకంలో ఉంచుతానని అన్నారు. నన్ను గెలిపించిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, ఉపసర్పంచ్ రాజక్, రాకేష్ మహారాజ్, రోహిత్ మహారాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నరసింహులుగౌడ్, రామునాయక్, సిద్దు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయపాత్ర కేంద్రీకృత వంటశాల వరంగల్‌లో ..పరికరాల ప్రారంభోత్సవం మరియు కిచెన్ వాక్-త్రూ

**వరంగల్, డిసెంబర్ 22, 2025, సోమవారం:**
ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకం అమలులో విశిష్ట భాగస్వామిగా ఉన్న అక్షయపాత్ర ఫౌండేషన్ , వరంగల్‌లోని తన కేంద్రీకృత వంటశాలలో ఆధునికపరికరాల ప్రారంభోత్సవం మరియు కిచెన్ వాక్-త్రూ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆధునిక, సాంకేతికత ఆధారిత నూతన పరికరాల ప్రవేశంతో సంస్థ కార్యకలాప సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ప్రముఖ ఆర్థిక సంస్థ హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్(%ఎణదీ ఖీఱఅఱఅఎఱశ్రీ ౪వతీఙఱఎవం%) వారి ఉదార సహకారంతో సమకూరిన ఈ అత్యాధునిక వంటశా ల పరికరాలు, వంటశాల యొక్క విస్తృతి, సమర్థత మరియు సేవల నిర్వహణ సావ ర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి.ఈ కేంద్రీకృత వంటశాల ద్వారా ప్రస్తుతం వరంగల్ జిల్లాలో, వరంగల్ మరియు ఖిల్లా వరంగల్ మండలాల్లోని 367 ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న దాదాపు 26,000 మంది పిల్లలకు, అలాగే హనుమకొండ జిల్లాలోని హనుమకొండ మరియు భీమదేవరపల్లి మండలాల్లో ఉన్న 550 అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు తాజా, పరిశుభ్రమైన మరియ`ు పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసి పంపిణీ చేస్తున్నారు.ఈ వంటశాల అత్యాధునిక సాంకేతికతతో సన్నద్ధమై ఉంది. కేవలం 15 నిమిషాల్లో 1,000 మంది పిల్లలకు అన్నం వండే సామర్థ్యం గల ఆటోమేటెడ్ వ్యవస్థలు, అలాగే రెండు గంటల లోపే 5,000 మంది పిల్లలకు సాంబార్ తయారు చేసే సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. పర్యావరణ అనుకూలంగా, శూన్య వ్యర్థాల విధానంతో పనిచేసేలా శుద్ధి చేసిన నీటి వ్యవస్థలు మరియు సోలార్ పవర్ ప్లాంట వంటి స్థిరత్వాన్ని( దృష్టిలో ఉంచుకున్న మౌలిక వసతులు కూడా ఈ కేంద్రంలో ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, అటవీ మరియు దేవాదాయ శాఖల గౌరవ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు హాజరయ్యారు. కార్యక్రమానికి అక్షయపాత్ర ఫౌండేషన్ ట్రస్టీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అధ్యక్షులు- శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస ప్రభుజీ అధ్యక్షత వహించారు. వీరితో పాటు హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస నుండి శ్రీ సత్య రమణన్ % హెడ్, ఎమర్జింగ్ మార్కెట్స్ అండ్ గోల్డ్, శ్రీ సాయి ఆకాష్ %- % రీజినల్ బిజినెస్ హెడ్, ఎమర్జింగ్ మార్కెట్స్, శ్రీ టీవీఎస్ శ్రీధర్ హెడ్ తదితరులు పాల్గొన్నారు. గౌరవ మంత్రిని మరియు ఇతర ప్రముఖులను సంప్రదాయ పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానించారు. కార్యక్రమం శ్రీ నరసింహ హోమం మరియు పూర్ణాహుతితో ప్రారంభమై, వంటశాల సేవలు నిరంతరం సజావుగా సాగాలని ఆశీర్వాదాలు కోరారు.ఆనంతరం గౌరవ మంత్రి కార్యాలయ భవనం( మరియు నాణ్యత పరీక్షా ప్రయోగశాల )ను ప్రారంభించారు. ఇది నాణ్యత, పరిశుభ్రత మరియు కఠినమైన ఆహార భద్రతా ప్రమాణాలపై అక్షయపాత్ర ఫౌండేషన్ చూపుతున్న నిబద్ధతను స్పష్టం చేసింది. అనంతరం ప్రముఖులను కేంద్రీకృత వంటశాల అంతటా తీసుకెళ్లి, వంట ప్రక్రియలు, ఆధునిక సాంకేతికత వినియోగం, భద్రతా మరియు పరిశుభ్రత ప్రమాణాల అమలు విధానాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆధునిక స్నాక్ తయారీ యూనిట్, ఆటోమేటిక్ కూరగాయల శుభ్రపరిచే మరియు కట్ చేసే యంత్రాలు, ఆటోమేటెడ్ కర్రీ తయారీ యంత్రాలు, సాంబార్ కౌల్డ్రన్లు, అధిక సామర్థ్యపు అన్నం స్టీమర్లు వంటి అత్యాధునిక వంటశాల పరికరాలను ప్రారంభించారు. అదేవిధంగా, కొత్తగా సిద్ధం చేసిన రెండు ప్రత్యేక అక్షయపాత్ర ఆహార పంపిణీ వాహనాలను కూడా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంలో హృదయాన్ని తాకే ఘట్టంగా, గౌరవ మంత్రి గారు మరియు ఇతర ప్రముఖులు స్వయంగా పాఠశాల పిల్లలకు భోజనం వడ్డించారు. ఇది పిల్లల పోషణ మరియు విద్య పట్ల వారి నిబద్ధతను మరింత స్పష్టంగా ప్రతిబింబించింది.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కె.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి డా. సత్య శారద, ఐఏఎస్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్( మరియు అక్షయపాత్ర ఫౌండేషన్( ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథి గౌరవనీయులైన క్యాబినెట్ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు మాట్లాడుతూ, "ప్రపంచ వ్యాప్తంగా హరేకృష్ణ ఉద్యమం (ఇస్కాన్) స్థాపక ఆచార్యులైన శ్రీల ప్రభుపాదులు, ప్రతి ఆలయానికి పది మైళ్ల పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే దూర దృష్టితో ఒక ఆదర్శవంతమైమ సమాజాన్ని కోరుకున్నారు. వారి మహత్తర దృష్టికి ప్రేరణగా 'విద్య కోసం పరిమితిలేని ఆహారం' లక్ష్యంతో అక్షయపాత్ర ఫౌండేషన్ స్థాపించబడింది. పిల్లల పోషణ మరియు విద్య రంగాల్లో హరే కృష్ణ ఉద్యమం మరియు అక్షయపాత్ర ఫౌండేషన్ సమాజానికి అందిస్తున్న అద్భుతమైన సేవలను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ మహత్తర కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుంది అని తెలిపారు.మీడియాను ఉద్దేశించి అధ్యక్షులు శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ మాట్లాడుతూ, "పిల్లల



ఆరోగ్యం, విద్య మరియు సమగ్ర అభివృద్ధికి తోడ్పడే పోషకాహారాన్ని అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ అచంచల నిబద్ధతతో పని చేస్తోంది. ఆధునిక సాంకేతికత మరియు సమర్థవంతమైన వంటశాల వ్యవస్థల వినియోగం ద్వారా అత్యున్నత నాణ్యత మరియు పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ విస్తృత స్థాయిలో భోజనాన్ని అందించగలుగుతున్నాం. వరంగల్ ప్రాంతంలో అక్షయపాత్ర మధ్యాహ్న భోజన సేవలను విస్తరించడంలో విలువైన మార్గనిర్దేశం మరియు నిరంతర సహకారం అందిస్తున్న గౌరవ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే మొత్తం వంటశాల పరికరాలను స్పాన్సర్ చేసిన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వ అధికారులకు, దాతలకు మరియు శ్రేయోభిలాషులకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. వారి సమిష్టి సహకారంతో తరగతి గదుల్లో ఆకలిని నివారించడం, పిల్లల పోషణ మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం అనే మా లక్ష్యం మరింత బలపడుతోంది" అని అన్నారు.

అక్షయపాత్ర ఫౌండేషన్ గురించి:అక్షయపాత్ర ఫౌండేషన్ అనేది తరగతి గదుల్లో ఆకలిని నిర్మూలించి, పిల్లల ఆరోగ్యం మరియు విద్యకు తోడ్పడే సామాజిక సేవా సంస్థ. భారత ప్రభుత్వ %ూవీ౯ూూనూచీ% పథకానికి అమలు భాగస్వామిగా, అక్షయపాత్ర దేశవ్యాప్తంగా 25,000కు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు రోజుకు సుమారు 23.50 లక్షల మధ్యాహ్న భోజనాలను అందిస్తోంది. తెలంగాణలో ప్రస్తుతం 2,500కు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2.50 లక్షల మంది పిల్లలకు భోజనం అందిస్తూ, పిల్లల ఆరోగ్యం మెరుగుపడటానికి, పాఠశాలల్లో చేరికలు, హాజరు మరియు నిలుపుదల పెరగడానికి, విద్యా ఫలితాలు మెరుగుపడటానికి తోడ్పడుతోంది.అక్షయపాత్ర ప్రస్తుతం 16 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 78 ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 76 అత్యాధునిక కేంద్రీకృత వంటశాలలను ఏర్పాటు చేసి, విస్తృత స్థాయి, సమర్థత మరియు ఆహార భద్రతా ప్రమాణాలలో అగ్రగామిగా నిలుస్తోంది. కష్టమైన భౌగోళిక పరిస్థితులు మరియు రహదారి సౌకర్యాల లోపం ఉన్న ప్రాంతాల్లో రెండు చోట్ల వికేంద్రీకృత మోడల్‌ను కూడా అమలు చేస్తోంది.సాంకేతికతను వినియోగించుకుంటూ, భాగస్వామ్యాలను బలోపేతం చేస్తూ అక్షయపాత్ర కోట్లాది పిల్లలకు సేవలందిస్తోంది. 2000 సంవత్సరం నుంచి ఇప్పటివరకు 4 బిలియన్లకు పైగా భోజనాలను అందించిన ఘనతను సాధించింది. ఈ చారిత్రక మైలురాయిని 2024 ఏప్రిల్ 2న న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమంలో స్మరించుకున్నారు.కావలసిన అదనపు సమాచారం కోసం, దయచేసి ను సందర్శించండి.ధన్యవాదాలు మరియు శుభాకాంక్షలతో,









